www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 260 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 9మంగళవారండిసెంబర్,2025 | పేజీలు : 4+4 | ₹ 3

6 Volume : 13 | Issue : 260 | Rangareddy | Editor : Yela.Purushotham | 9, Tuesday, December, 2025 | Pages : 4 +4 | Price : 3/-

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ఆశీర్వదించండి.. అలియాబాద్ గ్రామ రూపురేఖలు మారుస్తా

- అభివృద్ధే ధ్యేయం, ప్రజసేవే మా లక్ష్య
- అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే అండగా ఉంటా
- అవకాశవాదుల ప్రోలోభాలకు లొంగొద్దు
- ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి
- నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేస్తా
- ఆశతో కాదు..ఆశయంతో మీ ముందుకు వస్తున్న
- ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి ఆదరించండి
- అలియాబాద్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి స్వప్న స్వామి






అలియాబాద్..8 డిసెంబర్ (నగర నిజం):తొలిసారిగా ప్రజాసేవకు అంకితమవుదామనే ఉద్దేశ్యంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని, ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని అలియాబాద్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి స్వప్న స్వామి గ్రామ ప్రజలను కోరారు. ఎన్నికల్లో తనను సర్పంచ్ గా గెలిపిస్తే ప్రజల సమస్యలు తీరుస్థానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సోమవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... మండలంలోని అలియబాద్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముంగిటకు వస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా తనను గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మొదటిసారిగా ఎన్నికల బరిలో నిలుస్తున్నానని, గ్రామస్థుల మద్దతుతో కూడగట్టుకొని ప్రజల సహకారంతో నామినేషన్ వేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు తాము నిరంతరం అందుబాటులో ఉంటూ సైనికుడిలా సేవలందిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా ఉండి గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు సాయ,శక్తులా కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. విద్య, వైద్యం ఉపాధి రంగాల్లో యువతకు సహాయం చేస్తూ ముందుకు వెళ్తానని చెప్పారు. యువతకు అన్ని విధాలా అండగా ఉంటానన్నారు. గ్రామ ప్రజలకు చేదోడు,వాదోడుగా ఉండి సేవలను అందిస్తానని పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు పాటుపడతానని అన్నారు. గ్రామం కోసం, గ్రామాభివృద్ధి కోసం శ్రమించే నాయకురాలిని సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామంలో ప్రత్యేకంగా వాడవాడలా, గల్లిగల్లిలో కనీస వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామానికి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించేందుకు అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. అంగన్వాడి భవన నిర్మాణం కోసం కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలను మోడల్ స్కూల్ గా అభివృద్ధి చేసి, గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులకు, యువకులకు క్రీడలు, వృత్తివిద్య కోర్సుల్లో శిక్షణ ఇప్పిస్తానన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందేలా కృషి చేస్తానని అన్నారు. బట్టలు కుట్టే మహిళలకు 20 కుట్టు మిషన్లు అందజేస్తానని తెలిపారు. వర్షాకాలంలో విద్యుత్ అంతరాయం కలగకుండా చూస్తనన్నారు. కుటుంబాన్ని తల్లిదండ్రులను, నిస్వార్థంగా గ్రామ ప్రజలకు సేవ చేసే వారికి ఆగస్టు 15న సన్మానం జరిపిస్తామని చెప్పారు. కావున గ్రామ ప్రజలంతా ఆశీర్వదించి.. ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనను సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలను ఆమె కోరారు.

## గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి: ఒకటో వార్డ్ అభ్యర్థి ఎండి సయ్యద్ సిరాజ్



షాద్ నగర్, 8 డిసెంబర్ (నగర నిజం):కొత్తూరు మండల పరిధిలోని ఇనుము నర్వ గ్రామంలో ఒకటో వార్డ్ గ్రామపంచాయతీ అభ్యర్థి ఎండి సయ్యద్ సిరాజ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలను కలుసుకుని సమస్యలు తెలుసుకుంటూ, అభివృద్ధి కోసం అవకాశమివ్వాలని కోరారు."జనసేవే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. గ్రామంలో ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి, శుద్ధమైన నీటి సదుపాయం, రహదారులు, విద్యుత్ వంటి ప్రాథమిక సదుపాయాలపై ప్రాధాన్యతనివ్వనున్నట్లు తెలిపారు.గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎండి సయ్యద్ సిరాజ్ ప్రజలను కోరారు. ప్రజలు కూడా ఆయన ప్రచారానికి మంచి స్పందన ఇస్తున్నట్లు తెలుస్తోంది.

## ప్రజా సమస్యలపై పోరాడే...

- సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలి
- ధర్మన్నగూడ సర్పంచ్ అభ్యర్థి మండల సరిత గోపాలకృష్ణను ఆశీర్వదించండి
- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 8 ( నగరనిజం ) : నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య అన్నారు. సోమవారం యాచారం మండలం ధర్మన్నగూడ గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ మద్దతుతో సర్పంచ్ గా పోటీ చేస్తున్న అభ్యర్థి మండల సరిత గోపాలకృష్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థితో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అనునిత్యం ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి మండల సరిత గోపాలకృష్ణను గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్న వెంటనే స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం గ్రామ అభివృద్ధి కోసం పార్టీ పనిచేస్తుందని అన్నారు. ప్రజల మధ్యన ఉండి ప్రజల కోసం పనిచేసే సీపీఎం అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అవకాశవాదుల ప్రోలోభాలకు ఓటర్లు లొంగద్దన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిని, కొట్లాడే వారికే పట్టం కట్టాలని కోరారు. కేవలం ఎన్నికలప్పుడు వచ్చే బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకుల జూట మాటలను నమ్మొద్దన్నారు. నిరంతరం ప్రజల కష్ట,సుఖాలలో పాలుపంచుకుంటున్న సీపీఐ(ఎం) నాయకులను ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు. సీపీఐ(ఎం) పార్టీ సర్పంచ్ అభ్యర్థి మండల సరిత గోపాలకృష్ణకు అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు రమేష్, శ్రీశైలం, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నగరనిజం

# జిల్లా అనుబంధం

## శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం

- శాంతి భద్రతలకు ప్రజలందరూ సహకరించాలి
- బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్
- సాంఘిక శక్తులపై ఉక్కు పాదం
- ప్రజల్లో భద్రతాభావాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యమే ఫ్లాగ్ మార్చ్
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 8 నగర నిజం : శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా, ప్రజల్లో భద్రతా భావాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యంతో, బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం నాడు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, స్వయంగా నాయకత్వం వహించారు. ఈ మార్చ్‌లో పోలీసు బలగాలు, క్విక్ రియాక్షన్ టీమ్‌లు మరియు ఇతర భద్రతా సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా, శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ ప్రధాన ఉద్దేశం ప్రజలలో ధైర్యాన్ని నింపి, చట్టాన్ని ఉల్లంఘించాలని చూసే అసాంఘిక శక్తులకు, రౌడీషీటర్లకు బలమైన హెచ్చరిక పంపడమేనని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యంగా సున్నితమైన మరియు అతి-సున్నితమైన గ్రామాలలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేసిందని ఎస్పీ హామీ ఇచ్చారు.ఎస్పీ ప్రజలకు కీలక సూచనలు చేస్తూ, ముఖ్యంగా క్రిటికల్ గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా, ఇతరులను భయపెట్టేందుకు ప్రయత్నించినా, లేదా అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. గ్రామాలలో శాంతిభద్రతలను కాపాడడంలో కేవలం పోలీసుల పాత్రే కాక, ప్రజల సహకారం కూడా ఎంతో ముఖ్యమని ఎస్పీ తెలిపారు. పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి, అండగా ఉంటుందని, ప్రజలు నిర్భయంగా ఓటు వేయడానికి అవసరమైన అన్ని రక్షణ చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు.ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు బి. రాములు నాయక్ , తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య,సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## ముచ్చింతల్ లో ఓటర్లకు చీరలతో ఎర

- ఓటర్లకు చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి కత్తుల సుభాష్ తో పాటు మరొకరిని పట్టుకున్న పోలీసులు
- కత్తుల సుభాష్ తో పాటు కారుకొండ హరీష్ పై కేసు నమోదు చేసిన శంషాబాద్ రూరల్ పోలీసులు






రాజేంద్రనగర్,డిసెంబర్8(నగరనిజం ప్రతినిధి):ఎన్నికల ప్రచారానికి ఒక్కరోజు మాత్రమే గడువు మిగిలి ఉండడంతో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని వివిధ గ్రామపంచాయతీల పరిధిలో పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రలోభాలకు తెర లేపారు. ఓటర్లకు గాలం వేయడానికి చాప కింద నీరులా కానుకలు చేర వేస్తున్నారు. తాజాగా శంషాబాద్ మండలంలోని ముచ్చింతల్ గ్రామంలో ఓటర్లకు చీరలు పంపిణీ చేస్తూ సర్పంచ్ అభ్యర్థి సహా మరో యువకుడు పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు. దీంతో సర్పంచ్ అభ్యర్థి కత్తుల సుభాష్ తో పాటు మరో వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి ప్రకటించారు. సీఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శంషాబాద్ మండలం లోని ముచ్చింతల్ గ్రామంలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నట్లుగా పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో శంషాబాద్ రూరల్ పెట్రోల్ మొబైల్ -1 పోలీసు సిబ్బంది ముచ్చింతల్ గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇద్దరు వ్యక్తులు ఓటర్లకు చీరలు పంపిణీ చేస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ మేరకు ఓటర్లకు పంపిణీ చేస్తున్న చీరలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి వెల్లడించారు.ఈ నేపథ్యంలో చీరల పంపిణీకి సంబంధించి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కత్తుల సుభాష్ (బీజేపీ మద్దతు దారు సర్పంచ్ అభ్యర్థి) తో పాటు కారుకొండ హరీష్ పై ఎన్నికల నియమావళి ఉల్లంఘన కేసు నమోదు చేసినట్లు సీఐ నరేందర్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రకటించారు.

# ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించాలి : జటావత్ రాజు నాయక్




షాద్ నగర్, 8 డిసెంబర్ (నగర నిజం):నందిగామ మండలంలోని చాకలి తానిగుట్ట తాండాలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జటావత్ రాజు నాయక్ ఇంటింటి ప్రచారం వేగవంతం చేశారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా పాల్గొన్నారు.ప్రచారం సందర్భంగా మాట్లాడుతూ జటావత్ రాజు నాయక్, "ప్రజలు ఆదరిస్తే.. ఆశీర్వదిస్తే.. సేవకుడిలా పని చేస్తా. గ్రామ అభివృద్ధే నా లక్ష్యం," అన్నారు. గతంలో చేసిందే కాకుండా మరింత అభివృద్ధి పనులు చేపట్టి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి సిడితండాను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మద్దతుతో గ్రామ అభివృద్ధి మరింత వేగం అందుకుంటుందని, ప్రజల నమ్మకమే తన బలం అని జటావత్ రాజు నాయక్ పేర్కొన్నారు.తనకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.

# మొదటి విడత పోలింగ్ జరిగే మండలాలలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

- తాసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్
- ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్







వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 8 నగర నిజం :జిల్లాలో మొదటి విడత పోలింగ్ జరిగే మండలాలో అధికారులు నిబంధనలు పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని, ఏ చిన్న తప్పిదానికి ఆస్కారం కల్పించకూడదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. సోమవారము వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి 8 మండ లాల ఏం పి డి ఓ లు, తహసిల్దార్ల తో జూమ్ సమావేశము నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో విదుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కటిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ సిబంది సమయ పాలనను పాటిస్తూ, సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. మొదటి విడత పోలింగ్ ఈ నెల 11న జరుగనున్న దృష్ట్యా, 10వ తేదీ ఉదయం 8.00 గంటల సమయానికే దిస్త్రిబ్యుషన్ సెంటర్లకు చేరుకుని, మధ్యాహ్న భోజనం అనంతరం పోలింగ్ మెటీరియల్ ను తీసుకోని పోలింగ్ కేంద్రాలకు వెళ్ళాలని అన్నారు. చెక్ లిస్టుకు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామాగ్రి ఉందా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, అనంతరం డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ స్టేషన్ కు చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను చక్కబెట్టుకోవాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. సీటింగ్ అరేంజ్ మెంట్, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి వాటిని నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఓటింగ్ విషయంలో గోప్యత నూటికి నూరు శాతం అమలు జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల విధులలో అనవసర పొరపాట్లకు ఆస్కారం కల్పిస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగి గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా పూర్తయ్యేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.ఎన్నికల విదులు నిర్వహించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలట్ ద్వార ఓటు వేయుటకు రేపటి వరకు ఆయా మండల ఎం పి డి ఓ కార్యాలయాలలో పోస్టల్ బ్యాలట్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. మండలం వారిగా బ్యాలట్ పేపరు ఎలా చెక్ చేస్తారు, ఏర్పాట్లు ఎలా చేస్తున్నారు, మండలం వారిగా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.జిల్లా ఎస్ పి స్నేహ మెహర మాట్లాడుతూ మొదటి విడత పోలింగ్ ఏర్పాట్లకు సంబంధించి ఎనిమిది మండలాలలో ప్రతి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు పోలీస్ సిబ్బందికి ఎలాంటి సెలవులు ఇవ్వబడ వని , కోడంగల్, తాండూర్ నందు పోలీస్ ఫోర్సు ఉంటారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, అడిషనల్ ఎస్ పి రాము నాయక్, డి ఆర్ ఓ మాంగీ లాల్ , డి పి ఓ జయసుధ, నోడల్ అధికారులు తదితరులు ఉన్నారు.

# ధాతర్ పల్లి సర్పంచ్ గా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా భారీ మెజార్టీ తో గెలిపించండి

- స్వాతంత్ర్య సర్పంచ్ అభ్యర్థి చింతల జయరామ్ పిలుపు



మెదక్ బ్యూరో: తూప్రాన్, డిసెంబర్,8.ధాతర్ పల్లి గ్రామ సర్పంచ్ గా యువకున్ని, అందరివాడు, గ్రామ దశ దిశ నిర్దేశం రూపకల్పనకు గెలిపిస్తే శ్రీకారం చుట్టి అభివృద్ధి చేసి చూపిస్తా అని ధాతర్ పల్లి స్వాతంత్ర్య సర్పంచ్ అభ్యర్థి చింతల జయరామ్ పిలుపునిచ్చారు. తనను గెలిపించాగానే మొదటి ప్రాధాన్యతగా ఎల్లమ్మ దేవాలయం నిర్మాణం తోపాటు, స్ట్రీట్ లైట్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లు, సీసీ రోడ్డు, వాటర్ ప్లాంటు, రోడ్డు కు ఇరుప్రక్కల మొక్కలు నాటి, ఇల్లు లేని నిరుపేదలకు పక్కా గృహాలు నిర్మించి ఇస్తానని స్వాతంత్ర్య అభ్యర్థిగా ధాతర్ పల్లి సర్పంచ్ పదవి కి పోటీ చేస్తున్న చింతల జయరామ్ హామీ ఇచ్చారు. తాను స్థానికంగా ఉండి అందరికి 24 గంటలు అందుబాటులో ఉండి నిశ్వార్ధంతో సేవా చేసి ఈ ప్రాంత ప్రజల అవసరాలకు అనుగుణంగా అన్ని రకాల సదుపాయాలు అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకొని అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చింతల జయరామ్ కు మద్దతుగా పూట్నాల గణేష్, సోషల్ వెల్ఫేర్ యువకుడు కొలిచేలిమే లక్ష్మణ్, సిహెచ్ శ్రీనివాస్, మల్లేశం, బి లచ్చయ్య, ఎం ప్రవీణ్, వి.ఏల్లం, ఎల్కతుర్ లక్ష్మణ్ తో పాటు గ్రామ ప్రజల మద్దతు ప్రకటించడంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అందరూ బ్యాలెట్ పేపర్ లోని సీరియల్ 2వ నెంబర్ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. అందుకే ప్రజలు ముందుకు వచ్చి కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.

# తీగాపూర్ లో బరిలో బ్యాట్ అభ్యర్థి గెలిపించాలి: ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





షాద్‌నగర్, 8 డిసెంబర్ (నగర నిజం):కొత్తూరు మండల పరిధిలోని తీగాపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి జయప్రద జగన్మోహన్ రెడ్డి మద్దతుగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి భారీ ర్యాలీ, సమావేశం నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా ర్యాలీ ఉధృతంగా సాగింది.ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.. గతంలో బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి దిశగా సాగాయని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాలు అధోగతి బాట పట్టాయని విమర్శించారు. పల్లె ప్రగతిని నిలబెట్టేది బీఆర్ఎస్‌నేనని పేర్కొన్నారు. తీగాపూర్ గ్రామానికి అభివృద్ధి అవసరం ఉందని, అందుకు బ్యాట్ గుర్తుకు ఓటేసి జయప్రద జగన్మోహన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.అభ్యర్థి జయప్రద జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. తనకు ఓటు, మద్దతు ఇచ్చి సర్పంచ్‌గా అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలు, అవసరాలు గ్రామ స్థాయిలోనే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు.ర్యాలీలో బీఆర్ఎస్ నేతలు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

# కొడిచెర్లలో దూసుకుపోతున్న యాదమ్మ ప్రచారం

- విజయం వైపు కత్తెర గుర్తు పరుగులు



షాద్ నగర్, 8 డిసెంబర్ (నగర నిజం):కొత్తూరు మండల పరిధిలోని కొడిచెర్ల గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దాసరి యాదమ్మ ప్రచారం రోజురోజుకు వేగం పెంచుకుంటోంది. కత్తెర గుర్తుతో ప్రజల్లో విపరీతమైన ఆదరణ పొందుతూ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషం.ప్రచార సభలో మాట్లాడుతూ దాసరి యాదమ్మగ్రామంలో అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తానని హామీ ఇచ్చారు. అందులో భాగంగా ౧ప్రతి ఇంటికి ఉచితంగా తాగునీరు సరఫరా గ్రామంలోని ప్రతి ఆడబిడ్డ వివాహానికి 20,000 ఆర్థిక సహాయం పుట్టిన ప్రతి శిశువుకు 5,000 ప్రోత్సాహకం కుటుంబంలో మరణాలు జరిగితే అంత్యక్రియలకు 10,000 ఆర్థిక సాయం యువతకు ఉపాధి అవకాశాలు కల్పన అర్హులందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు అందేలా చర్యలుఅలాగే వీధి దీపాలు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు పూర్తిగా పరిష్కరించేందుకు ప్రణాళిక సిద్ధమైందన్నారు.ఒక్క అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని, ప్రజల ఆశీర్వాదం తన బలం అని దాసరి యాదమ్మ అన్నారు.ఈ ప్రచారంలో మహిళలు, గ్రామ పెద్దలు, యువతతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వెస్సో ట్రస్ట్ ఉత్తమ సేవలకు గుర్తింపు



పాలకొల్లు, డిసెంబర్ 8 (నగరనిజం న్యూస్ )దాసరి నారాయణరావు, కోడి రామకృష్ణ వంటి ఎందరో ప్రముఖులు విద్యార్జన చేసిన పాలకొల్లులోని ప్రసిద్ధ ఎం ఎం కె ఎన్ మునిసిపల్ హై స్కూల్ 10వ తరగతి 1970 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం స్థానిక లయన్స్ క్లబ్ కమ్యూనిటీ హాల్లో అత్యంత వైభవంగా జరిగింది. రోజంతా ఉత్సాహంగా అనేక వినోద భరిత కార్యక్రమాలతో పూర్వ విద్యార్థులు తమ సమయాన్ని ఉల్లాసంగా గడిపారు. సమ్మేళనం లో ఆద్యంతం భమిడిపాటి భాస్కర శర్మ (విశ్రాంత జీఎం, ఆంధ్రా బ్యాంక్) తమ నిర్విరామ వ్యాఖ్యానంతో కార్యక్రమాన్ని రక్తి కట్టించారు.పూర్వ విద్యార్థులు తమలో కొందరు ప్రముఖులను ఈ సందర్భంగా సత్కరించారు. గత ఎనిమిది సంవత్సరములకు పైగా రెండు తెలుగు రాష్ట్రాలలో పేదలకు విశేషంగా సామాజిక సేవలు అందజేస్తూ, రూపాయల టర్నోవర్ కు చేరువలో ఉన్న వెస్సో ట్రస్ట్ స్థాపకులు బంగారు తాతారావు దంపతులను ఘనంగా సత్కరించారు.సత్కారం పొందిన ప్రముఖులలో విశ్రాంత ఉపాధ్యాయులు దాసరి సత్యనారాయణ, వంగా నరసింహ రావు, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు కొప్పర్తి కేశవమూర్తి, డాక్టర్ యగ్నేశ్వర రావు, డాక్టర్ పోపూరి గోపాలకృష్ణ, డాక్టర్ జంధ్యాల సూర్యనారాయణ, వర్ధినిడి సత్యనారాయణ, మోచర్ల రామలక్ష్మి తదితరులు ఉన్నారు. సమ్మేళనం విజయవంతం చేయడానికి పూర్వ విద్యార్థులు బొండాడ మోహన్ గుప్తా, కే. నరసింహం, తదితరులు విశేషంగా కృషి చేశారు.

# గుండ్రెడ్డిపల్లి సర్పంచ్ గా దోమలపల్లి యాదమ్మ కృష్ణ ను ఉంగరం గురుకు ఓటేసి గెలిపించాలని ముమ్మర ప్రచారం.

- కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దోమలపల్లి యాదమ్మ కృష్ణ పిలుపు

మెదక్ బ్యూరో: నగర నిజం: తూప్రాన్, డిసెంబర్, 8. గుండ్రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గా దోమలపల్లి యాదమ్మ కృష్ణ ను ఉంగరం గురుకు ఓటేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని ఇంటింటికీ తిరిగి ముమ్మర ప్రచారం నిర్వహిస్తు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దోమలపల్లి యాదమ్మ కృష్ణ ను ఉంగరం గురుకు ఓటేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు. గుండ్రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పదవికి అభ్యర్థిగా బరిలో నిలిచిన దోమలపల్లి యాదమ్మ కృష్ణ గ్రామ అభివృద్ధికి మంచి అవకాశాలు ఉన్నాయనేది తెలుసుకొని ప్రజలు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా దోమలపల్లి కృష్ణ, చింతల రాఘవులు, దోమలపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ గుండ్రెడ్డిపల్లి అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి యాదమ్మ ఉంగరం గురుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే ఇల్లు లేని నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చేలా చేస్తాము అని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి వచ్చే ఫెన్షన్లు మరియు ఇతరాత్ర పథకాలు అందిస్తామాన్నారు. అర్హత ఉన్న దివ్యాంగులకు పించన్లు ఇప్పిస్తామన్నారూ. గ్రామములో ముదిరాజ్ కమీటీ హాల్ భవనము కట్టిస్తాము అని హామీ ఇచ్చారు. గ్రామ పరిధిలో సిమెంట్ రోడ్డు లేని వాటికి సిమెంట్ రోడ్డు వేయిస్తాము అని అన్నారు. తూప్రాన్ నుండి మల్కాపూర్ వరకు బీటీ డబల్ రోడ్డు వేయిస్తాము అని అన్నారు. తూప్రాన్ గుండ్రెడ్డిపల్లి మద్యలో ఉన్న వాగు వంతెన నిర్మాణము చేయిస్తాము అని హామీ ఇచ్చారు. ప్రతి వీధిలో వీదిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు కట్టిస్తాము అని అన్నారు. గుండ్రెడ్డి పల్లి చెరువుకు తూములు అలుగులు వాటి కాలువలు మరమత్తులు చేయిస్తాము అని అన్నారు. శిథిలవస్థలో ఉన్న వాటర్ ట్యాంక్ తోలగించి నూతన పెద్ద వాటర్ ట్యాంక్ నిర్మాణము చేయిస్తాము అని అన్నారు. గ్రామములో పెద్ద ఫంక్షన్ హాల్ కట్టిస్తామని తెలిపారు. గ్రామములో లైబ్రెరరీ (గ్రంథాలాయము) ఏర్పాటు చేస్తామన్నారు.గుండ్రెడ్డిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ త్వరలో నిర్మాణ పనులు పూర్తి చేయిస్తామన్నారు. డంపింగ్ యార్డ్ నుండి చెరువు అలుగు వరకు సిసి రోడ్డు నిర్మాణము చేయిస్తామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతిదినము డాక్టర్ వచ్చి గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండేట్లుగా చేయిస్తామన్నారు. వీటితో పాటు గ్రామంలో పారిశుద్ధ్యం, పచ్చదనం, గ్రామ సుందరీకరణం, యువకులకోసం క్రీడా సామాగ్రి, ఓపెన్ జిమ్ సౌకర్యం ఇంకా ఎన్నో ప్రత్యేక కార్యక్రమాలతో గ్రామాన్ని ఫ్యూచర్ విలేజ్ మారుస్తానని హామీ ఇస్తున్నాను అని ఇంటింటికి తిరిగి వ్యక్తిగతంగా ప్రతి ఓటరును కలిసి ప్రచారం చేస్తున్నామని తెలిపారు. అనంతరం గుండ్రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి దోమలపల్లి యాదమ్మ మాట్లాడుతూ గ్రామాన్ని ఆదర్శ గ్రామముగా నిలపాలని నా కోరిక. కావున దయచేసి గ్రామ ప్రజలందరూ తనని బలపరచి నాకు సహకరించి తమ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకే వేసి గెలిపించాలని యాదమ్మ పిలుపునిచ్చారు. అభ్యర్థికి మద్దతుగా చింతల రాఘవులు, దోమలపల్లి ఆంజనేయులు తో పాటు యువకులు, మహిళలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని ఉంగరం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ఒక్క అవకాశం ఇస్తే కొత్త కొత్తూరు ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

- బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ధరావత్ సక్కు




ఖమ్మం: (నగర నిజం బ్యూరో), డిసెంబర్ 8,నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు గ్రామ పంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ధారావత్ సక్కు (భర్త బాలాజీ) కత్తెర గుర్తుకు ఓటు వేయాలని గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే కొత్త కొత్తూరుని అన్ని రంగాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాగి రామారావు దేవరశెట్టి రాము పగిడిమర్రి అజయ్ శెట్టిపల్లి అభిలాష్ నరసింహారావు వల్లాల శ్రీనివాసరావు మూడు నాగేంద్రబాబు వల్లాల వినోద్ లోడంగి కొండలు గుగులోతు రమ గుగులోతు వీరమ్మ మూడు ఆదిలక్ష్మి వల్లాల సత్యవతి దేవ శెట్టి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము ఆధ్వరంలో 44 వ రోజు నిత్యాన్నదానం, పడిపూజ

- అన్నదాత , పడిపూజ ప్రభులు ,పోలయ్య సన్నిధానం స్వాములు, శివకుమార్ స్వాతి మోక్షిక, మారగాని మధురవాణి సురేష్ కుటుంబ సభ్యులు, దంపతులు



మన్సూరాబాద్, డిసెంబర్ 8, (నగరనిజం) మన్సూరాబాద్, సహారా రోడ్ లోని శ్రీ మహా గణపతి, సుబ్రహ్మణ్య, లలితా కామేశ్వర స్వామి, శ్రీ దాసాంజనేయ, నవగ్రహ సహిత శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము, ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము సౌజన్యంతో నిత్య ఆన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వీరి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలు ఆధ్వర్యంలో సుమారుగా 500 మంది అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ... నిత్యాన్నదానం కి సహకరించిన అన్నదాత ప్రభులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కమిటీ సభ్యులు కోరారు.

# తుమ్మలూరు రవీందర్ రెడ్డి టీచర్ చేత అన్నదానం





షాద్‌నగర్, డిసెంబర్ 8 (నగర నిజం):కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో అయ్యప్ప ఆలయం కమిటీ ఆధ్వర్యంలో భక్తి భావంతో సేవ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో తుమ్మలూరు గ్రామానికి చెందిన మాది రవీందర్ రెడ్డి టీచర్ అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.నలభై ఐదు రోజులపాటు మాల ధరించి నియమ నిష్టలతో ఉన్న భక్తులకు సేవ చేసే అవకాశం రావడం గొప్ప పుణ్యకార్యమని పేర్కొన్నారు. భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండడం సంతోషకరమని ఆయన మాది రవీందర్ రెడ్డి టీచర్ అన్నారు.ఈ కార్యక్రమంలో దాసరి నరసింహ, మాదారం నరసింహ గౌడ్, అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు ఎర్రవెల్లి నాగరాజు చారి, కొండ రెడ్డి విష్ణుమూర్తి, గోపి, నరసింహ, వడ్ల విఠలచారి, కిషోర్, పిట్టల శేఖర్ గౌడ్, కరెంట్ బాలు, జావాజీ వంశీ గౌడ్, బైండ్ల శ్రీకాంత్, పెండ్యాల అరుణ్, చరణ్, వీరమోని సిద్ధూ, కొత్తూరు మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హరిహర పుత్ర అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ ఘనంగా జరిగింది

- కూకట్పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ లో
- ముఖ్యఅతిథిగా బండి రమేష్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కూకట్పల్లి డిసెంబర్ 08,(నగర నిజం ప్రతినిధి) :శివశంకర్, నరసింహ ఆధ్వర్యంలో మూసాపేట్ లో సోమవారం హరిహరపుత్ర అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ ఘనంగా జరిగింది .ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులను రమేష్ అందించారు.భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తూము వేణు ,అశోక్, శంకర్ కొండల్ రెడ్డి ,శీను తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపూర్ సర్పంచ్ గా ఆశీర్వదించండి..

- సిరిగిరిపేట్ పండరి



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 8:: వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామ పంచాయతీ అభివృద్ధే ధ్యేయంగా గ్రామం కోసం మీ సేవకునిగా పని చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మల్కాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి సిరిగిరిపేట్ పండరి స్పష్టం చేశారు. ప్రచారంలో భాగంగా ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ.. గ్రామాభివృద్ధి కోసం నిరంతరం, అన్ని రంగాల వర్గాల వారికి అనుకూలంగా సేవలు అందిస్తామని అన్నారు.మీ అమూల్యమైన ఓటును బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామ ప్రజలు నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ డివిజన్ ఇందిరానగర్ లో నిరుపేదలకు అండగా ఉంటా :ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్పల్లి డిసెంబర్ 08,(నగర నిజం ప్రతినిధి) :సోమవారం బాలానగర్ డివిజన్ ఇందిరా నగర్ లో నూతన పైప్ లైన్ పనులు వాటర్ వర్క్స్ అధికారులు నిర్మాణం చేస్తున్న సందర్భంగా ఐడిపిఎల్ అధికారులు పనులకు ఆటంకం కలిగించిన నేపథ్యంలో వెంటనే కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆ ప్రాంతానికి వెళ్ళి ఎట్టిపరిస్థితుల్లో పనులు ఆపడానికి లేదని ఇదంతా కూడా ఐడిపిఎల్ కు సంబంధించిన భూమి కాదని ఇప్పటికే ఇక్కడ డ్రైనేజ్. కరెంట్ లైన్లు.రోడ్లు నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి అని తెలిపారు.ఎంతో మంది నిరుపేదలు దాదాపు 70 ఏళ్ల నుంచి ఇక్కడ నివసిస్తున్న ఈ ప్రాంతంలో పనులు ఎలా అడ్డుకుంటారని దాదాపు నాలుగు గంటలు అక్కడే బైఠాయించి పనులు ఆపేది లేదని ఒకవేళ పనులు ఆపితే ఇక్కడే కూర్చుంటానని తేల్చి చెప్పడంతో పోలీస్ అధికారులు సర్దిచెప్పడంతో సంయమనం పాటించారు. అంతే కాకుండా అధికారులకు కాలనీ అంతా పనులు ఏ విధంగా చేశామో వివరించారు. అనంతరం వాటర్ వర్క్స్ అధికారులు పనులు కొనసాగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, దాదాపు 70 ఏళ్ల నుంచి ఇక్కడ నివసిస్తున్న నిరుపేదలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని పెండింగ్ లో ఉన్న పనులు కూడా పూర్తి చేయాలని సంకల్పించుకున్నాం అని ఇలా ఐడిపిఎల్ అధికారులు పనులు అడ్డుకుంటే నిరుపేదలను కాపాడుకోవడానికి దేనికైనా సిద్ధం అని తేల్చి చెప్పారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి.స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా..

- మల్కాపూర్ గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ అభ్యర్థి ఈడిగి విజయలక్ష్మి ఆర్ సి గౌడ్



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 8:: ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తానని మల్కాపూర్ గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఈడిగి విజయలక్ష్మి ఆర్ సి గౌడ్ అన్నారు. సోమవారం మల్కాపూర్ గ్రామ సర్పంచ్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రజలతో మమేకమై ఇంటింటి ప్రచారం నిర్వహించారు.తమ అమూల్య మైన ఓటును ఉంగరం గుర్తు కు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని ప్రజలకు అభ్యర్థించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో ఉచిత అంబులెన్సు సేవలు, ఆడపిల్ల పుట్టిన ఇంటికి రెండు వేలు, ప్రతి నెల ఉచితంగా మెడికల్ క్యాంపు, క్రీడా ప్రాంగణం, లైబ్రరీ, పేదింటి ఆడపడుచు పెళ్లికి 5 వేలు, స్త్రీలకు మరుగుదొడ్ల సదుపాయం, గర్భిణీ స్త్రీలకు ఆర్ సి గౌడ్ కిట్ కల్పించనున్నట్లు వివరించారు.అనంతరం సర్పంచ్ అభ్యర్థి ఈడిగి విజయలక్ష్మి మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని రంగాలలో ముందుంచేందుకు కృషి చేస్తానని తెలిపారు.గ్రామంలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరికీ న్యాయం చేసే విధంగా పాలన చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామ ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు, పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# అల్లాపూర్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తా..

- సర్పంచ్ అభ్యర్థి వడ్డే పెద్ద చెన్నప్ప





నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 8:::అల్లాపూర్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వడ్డే పెద్ద చెన్నప్ప తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి రెండవ కుమారుడు అవినాష్ రెడ్డి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి చెన్నప్పని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విన్నవించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పెద్దలు,యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# చేగూర్ గ్రామ అభివృద్ధి నా లక్ష్యం సర్పంచ్ అభ్యర్థి బంటారం మల్లేష్ గౌడ్,

- మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్ సహకారంతో
- కత్తెర గుర్తుకు ఓటేద్దాం బంటారం మల్లేష్ గౌడ్ గెలిపిద్దాం



షాద్ నగర్, 8 డిసెంబర్ (నగర నిజం):నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి బంటారం మల్లేష్ గౌడ్, చేగుర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్ సహకారంతో ఇంటింటి ప్రచారం వేగం అందుకుంది. గ్రామ యువకులు, మహిళలు, పెద్దలు, గ్రామస్తుల మద్దతుతో ఆయన పెద్దఎత్తున ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బంటారం మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ, "గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశం ఇవ్వాలని ప్రజలు తమ ఓటుతో ఆశీర్వదించాలని కోరుతున్నాను. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తాను" అన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి తిరుగుతూ ప్రజలను కోరుతున్నారని తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని, సర్పంచ్ గా ఎన్నుకుంటే ఆధునిక సదుపాయాలు, శుద్ధమైన తాగునీరు, రహదారులు, విద్యుత్, గ్రామ పరిశుభ్రత వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు."ప్రజలే నా బలం%ొ% గ్రామాభివృద్ధే నా లక్ష్యం" అని బంటారం మల్లేష్ గౌడ్ స్పష్టం చేశారు.కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, మహిళలు, పెద్దలు పాల్గొన్నారు.

# ప్రజా బలం తో గెలుస్తా బయ్యారం రామలక్ష్మి సుధాకర్ గౌడ్

- విజయ యాత్ర లో ప్రచారం లో ముందంజ
- సబ్బండ వర్గాల మద్దతు
- సేవా గుణం బయ్యారం రామలక్ష్మి సుధాకర్ గౌడ్ సొంతం
- అదరక, బెదరక ముందుకు సాగుతున్న బయ్యారం రామలక్ష్మి సుధాకర్ కే జై అంటున్న యావన్మంది జనాలు!



మెదక్ బ్యూరో : నగర నిజం: తూప్రాన్, డిసెంబర్, 8. తూప్రాన్ మండలంలోని కొన్నాయిపల్లి పిబి గ్రామంలో పంచాయతీ ఎన్నికల ప్రచార పర్వం రసవత్తరంగా మారింది. ప్రచార పర్వంలో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారు కొనాయిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి బయ్యారం రామలక్ష్మి సుధాకర్ గౌడ్ ముందంజలో ఉన్నారు. ఎస్సీ, ఎస్టీ, బుడుగు బలహీన సామాజిక వర్గానికి చెందిన మద్దతును కూడగడుతూ ముందు సాగుతున్నాడు. ఈ సందర్భంగా బయ్యారం రామలక్ష్మి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ అన్ని వర్గాలకు చెందిన ప్రజలు తనకు సంపూర్ణంగా, స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారని సుధాకర్ గౌడ్ తెలిపాడు. అభివృద్ధి తో పాటు కొనాయిపల్లి గ్రామాన్ని అన్నివిధాల కాపాడుకోవాలంటే తనను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చాడు. తనను ఆశీర్వదించి, ఒక్కసారి అవకాశమిచ్చి గెలిపిస్తే, అవినీతికి ఆస్కారం లేకుండా గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. తనకు పదవులపై ఆశ లేదని, కానీ ప్రజల కోరిక మేరకే, ప్రజాభీష్టంతో తాను ఎన్నికల బరిలో నిలిచున్నానన్నారు. ప్రజాసేవే తన లక్ష్యమన్నారు. ఈ నెల 14న జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో 'కత్తెర' గుర్తుకు ఓటేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కోనాయిపల్లి పి.బి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన బయ్యారం రామలక్ష్మి సుధాకర్ గౌడ్ కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. తన కు కేటాయించిన కత్తెర గుర్తు ను గుర్తుంచుకొని ఓటేసి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బ్యాలెట్ పేపర్ లోని 2వ సీరియల్ నెంబర్ లో సూచించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరిగి ముమ్మర ప్రచారం నిర్వహిస్తు విజయకేతనం వైపు దూసుకెళుతున్నారు. గతంలో పోటీ చేసి కొద్ది మెజార్టీ తో ఓడిపోయిన సానుభూతి ఈ ఎన్నికల్లో ప్రభావం చూపుతుందని కోనాయిపల్లి పిబి గ్రామ ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ సారి ఖచ్చితంగా కత్తెర గుర్తుకు ఓటేసి బయ్యారం రామలక్ష్మి సుధాకర్ గౌడ్ ను గెలిపించుకుంటామని ఓటర్లు నిక్కచ్చితంగా చెప్పుకుంటున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ అండదండలతో కోనాయిపల్లి పిబి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని ఈ సందర్భంగా బయ్యారం రామలక్ష్మి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ అన్నారు. మల్కాపూర్ నుండి కొనాయిపల్లి వరకు బీటీ రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఇల్లు లేని నిరుపేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తానని అన్నారు. అర్హులైన లబ్ధిధారులకు పెన్షన్ లు ప్రభుత్వ పథకాలు అమలు చేస్తామని తెలిపారు. బిసి కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. కోనాయిపల్లి పిబి గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. కోనాయిపల్లి పిబి గ్రామాన్ని ఫ్యూచర్ విలేజీ గా తీర్చి దిద్దుతానని ప్రజలు తమ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. బయ్యారం రామలక్ష్మి సుధాకర్ గౌడ్ ఇంటింటి ప్రచారం లో ప్రజలు బ్రహ్మ రథం పట్టి ఆదరించి అభిమానం చాటుతున్నారని అన్నారు.

# ఒక్క అవకాశం ఇస్తే మిట్టబాష్పల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా..

- కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మాల వెంకటమ్మ మల్లప్ప





నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 8:::వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం మిట్టబాష్పల్లి గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మాల వెంకటమ్మ మల్లప్ప బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే మిట్టబాష్పల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పెద్దలు, యువకులు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నా లక్ష్యం అభివృద్ధి  నా ఆశయం ప్రజా సేవ

- ఆశీర్వదించి.. గెలిపించండి...
- కొతలాపూర్ సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ల లతా





నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 8:::తాండూర్ : నా లక్ష్యం అభివృద్ధి ు నా ఆశయం ప్రజా సేవ అని.. ఆశీర్వదించి.. గెలిపించండి... అంటూ వికారాబాద్ జిల్లా తాండూర్ మండలంకొత్లాపూర్ సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ల లతా ఓటర్లకు అభ్యర్థించారు.ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మద్దతుగా మాట్లాడారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి.. సమస్యలని పరిష్కరిస్తానని తెలిపారు. మీ అమూల్య మైన ఓటును ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని విన్నవించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, పెద్దలు, యువకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసి ఓట్లు అడుగుతున్నాం: ఎమ్మెల్యే

- గ్రామాభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి తోడ్పాటు అందిస్తా:
- సర్పంచ్ అభ్యర్థి సంధ్యా రాజశేఖర్ రెడ్డి





నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 8:::తాండూర్: అబద్ధాలు చెప్పకుండా అభివృద్ధి చేసి చూపించి ఓట్లు అడుగుతున్నామని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం కోటబాష్పల్లి లో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గోటిగ సంధ్యా రాజశేఖర్ రెడ్డి కి మద్దతుగా ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి తోడ్పాటు అందిస్తానని ఆమె స్పష్టం చేశారు.తమ అమూ ల్యమైన ఓటును కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విన్నవించారు. గ్రామస్తులు, పెద్దలు, ప్రజలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అత్యధిక సర్పంచ్ స్థానాలను ఏకగ్రీవంగా గెలిపించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

- శ్రీ సీతారాంపేట హనుమాన్ దేవాలయ చైర్మన్ దొరశెట్టి భీమలింగం



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 8 :: తెలంగాణ రాష్ట్రం లో అత్యధిక సర్పంచ్ స్థానాలను ఏకగ్రీవం చేసి గెలిపించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అనిశ్రీ సీతారాంపేట హనుమాన్ దేవాలయ చైర్మన్ దొరశెట్టి భీమలింగం అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ  తాండూర్ నియోజకవర్గంలోని అత్యధిక సర్పంచ్ స్థానాలను ఏకగ్రీవం చేసి  గెలిపించిన  ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్లే విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ చాలా కృషిచేసి, మంచితనమే నియోజకవర్గంలోని అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపిస్తున్నాడని ప్రజలు నమ్మి ఆయన నాయకత్వానికి నియోజకవర్గ ప్రజలంతా మద్దతు తెలిపినారు. ఎలక్షన్ జరుగుతున్న స్థానాలకు కూడా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి రాత్రింబవళ్లు కష్టపడి కృషి చేస్తున్నారు. ఇలాంటి ఎమ్మెల్యే మన తాండూరు నియోజకవర్గ ప్రజానీకానికి  దొరకడం చాలా అదృష్టకరమని అన్నారు. తాండూర్ నియోజకవర్గం ప్రజానీకానికి సేవ చేయాలనే ఆకాంక్ష కలిగిన ఎమ్మెల్యే, ప్రస్తుత సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి ఎమ్మెల్యే కి బహుమానముగా మనోహర్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచడానికి తాండూర్ నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారనిశ్రీ సీతారాంపేట హనుమాన్ దేవాలయ చైర్మన్ దొరశెట్టి భీమాలింగం ఒక ప్రకటన లో తెలిపారు.

## మిట్టబాస్పల్లి గ్రామ పంచాయతి సర్పంచ్ అభ్యర్తిగా పోటి చేస్తున్న

- డంగె సునందమ్మకు
- మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 8:::మిట్టబాస్పల్లి సర్పంచ్ అభ్యర్థిగా దంగే సునందమ్మ గుర్తు ఉంగరం .. ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని మిట్టబాష్పల్లి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను విన్నవిస్తున్నారు. మిట్టబాష్పల్లి సర్పంచిగా ఒకసారి అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ఈ సందర్భంగా డంగె సునందమ్మ అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రజలు,పెద్దలు, యువకులు మహిళలు  తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి.. ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

- కోట బాస్పల్లి బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి
- స్వరూప వెంకట్రామిరెడ్డి







నగర్ నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 8::: తాండూర్:కోట్ బాష్పల్లి గ్రామ సర్పంచ్ గా తనను గెలిపిస్తే గ్రామానికి సేవకురాలిగా ప్రజలకు సేవలు అందిస్తానని కోట బాస్పల్లి బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిస్వరూప వెంకట్రామిరెడ్డి అన్నారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి.. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్ల ను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆశీర్వదించండి.. ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ప్రజలకి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి  కృషి చేస్తానని స్పష్టం చేశారు.కార్యక్రమంలో గ్రామస్తులు, పెద్దలు, పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## కోడూరులో కాంగ్రెస్ ప్రచారం వేడెక్కింది



కోడూరు, 09 డిసెంబర్, (నగర నిజం) :కోడూరు గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చాగంటి అంజయ్య అధ్యక్షతన సోమవారం కోడూరులో సమావేశం జరిగింది. స్టేషన్ఘన్పూర్ శాసనసభ సభ్యుడు కడియం శ్రీహరి ఆదేశాల మేరకు జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, జనగామ జిల్లా ఉపాధ్యక్షులు (మాజీ జెడ్ పి టి సి ఆర్ జి పి) లింగాల జగదీష్ చందర్ రెడ్డి పాల్గొని గ్రామ ప్రజలకు ముఖ్య అంశాలను వివరించారు.వారు మాట్లాడుతూ...1. అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు నలభై కేటాయిస్తామని,2. కోడూరు నుండి చీటూరు వాగు వద్ద వంతెనతో కూడిన రహదారి నిర్మాణం వచ్చే ఆర్థిక సంవత్సరంలో పంచాయతీరాజ్ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క నిధులతో చేపడతామని,3. కంచనపల్లి నుండి గబ్బెట కోడూరు మార్గంలో రహదారి నిర్మాణానికి అనుమతి 3.లభించిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి పూజరి మల్లీశ్వరి మదన్మోహన్ కత్తెర గుర్తుకు తమ ఓటు నమోదు చేయాలని, వార్డు సభ్యుల అభ్యర్థులను కూడా గెలిపించాలని నాయకులు గ్రామ ప్రజలను కోరారు

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE